# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ సంపుటి : 2 సంచిక : 202 ఆదివారం 1 - 09 - 2024 పేజీలు : 08 వెల : 5



## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,

నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా

పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన

యువతి యువకులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209


# పట్టాలెక్కిన

## మరో మూడు కొత్త వందే భారత్ రైళ్లు




- వర్చువల్‌గా పచ్చ జెండా ఊపిన ప్రధాని మోడీ
- సామాన్యులకు రైల్వేలను చేరువ చేస్తున్నామని వెల్లడి

న్యూఢిల్లీ, (ఆగష్టు 31) : ఏళ్లుగా నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపడంలో భారతీయ రైల్వే ఎంతో పురోగతి సాధించిందని ప్రధాని నరేంద్రమోదీ కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాల వారికీ సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే రైల్వే లక్ష్యమని, అప్పటి వరకు ఆగేది లేదని పేర్కొన్నారు. మూడు వందేభారత్ రైళ్లను శనివారం వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం సమస్యలకు పరిష్కారం చూపడమే కాకుండా.. రైల్వే కొత్త ఆశలు చిగురింపజేస్తోందని పేర్కొన్నారు. లఖ్‌నవూ- మేరఠ్, మదురై- బెంగళూరు, చెన్నై- నాగర్‌కోయిల్ మధ్య వందేభారత్ రైళ్లను శనివారం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవానికి దక్షిణాది రాష్ట్రాలు వేగంగా వృద్ధి చెందడం కీలకమని పేర్కొన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు పెంచిన బడ్జెట్ కేటాయింపుల వల్ల దక్షిణాదిలో రైలు రవాణా మరింత బలోపేతం అవుతుందన్నారు. వందేభారత్ రైలు వల్ల మేరఠ్- లఖ్‌నవూ మధ్య ప్రయాణ సమయం దాదాపు గంట మేర ఆదా అవుతుందన్నారు. అలాగే, చెన్నై ఎగ్మోర్- నాగర్‌కోయిల్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ వల్ల రెండు గంటలు, మదురై- బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు వల్ల గంటన్నర వరకు ప్రయాణ సమయం

మిగతా 2లో...

## టూరిజంపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్



నల్గొండ,(ఆగష్టు 31):నాగార్జునసాగర్ టూరిజంపై తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. బుద్ధవనంలో అంతర్జాతీయ బుద్ధ మ్యూజియం నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే హైదరాబాద్-నాగార్జునసాగర్ ఫోర్ లేన్ రహదారికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హుస్సేన్ సాగర్ చుట్టూరా స్కై వాక్ వే.. వరల్డ్ క్లాస్

2లో

## పాడైన హెలికాప్టర్

- గగనమార్గంలో తరలిస్తుండగా కూలిన వైనం!



పాడయిన ఓ ప్రైవేటు హెలికాప్టర్‌ను ఎయిర్ ఫోర్స్ ఎమ్ఐ - 17 హెలికాప్టర్‌తో గగనమార్గంలో తరలిస్తుండగా శనివారం కూలిపోయింది. హెలికాప్టర్‌ను రిపేర్ల కోసం కేదార్‌నాథ్ నుంచి గౌచర్‌కు తరలిస్తుండగా ఈ ఘటన జరిగింది. అధిక బరువు,

మిగతా 2లో...

## రాహుల్ గాంధీ మూడ్రోజుల ఆమెరికా పర్యటన



న్యూఢిల్లీ, (ఆగష్టు 31) : లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సెప్టెంబర్ 8 నుంచి 10 వరకూ అమెరికాలో పర్యటించనున్నట్టు ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్ శామ్ పిట్రోడా తెలిపారు. సెప్టెంబర్ 8న ఢల్లాస్, 9-10 తేదీల్లో వాషింగ్టన్ డీసీలో రాహుల్ పర్యటిస్తారని చెప్పారు. రాహుల్ గత ఏడాది మేలో అమెరికాలో మూడు రోజుల పర్యటనను శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ప్రారంభించారు. తన పర్యటనలో అక్కడి ప్రవాస భారతీయులను కలుసుకున్నారు. పలువురు యాక్టివిస్టులు, విద్యావేత్యలు, సివిల్ సొసైటీ సభ్యులతో కాలఫోర్నియా యూనివర్శిటీలో చర్చలు జరిపారు.

వెల్లువెత్తుతున్న విజ్ఞప్తులు

రాహుల్ గాంధీ సెప్టెంబర్‌లో జరిపే అమెరికా పర్యటనపై శామ్ పిట్రోడా మాట్లాడుతూ.. "రాహుల్ గాంధీ విపక్ష నేత అయినప్పటి ఆయనతో ముఖాముఖీ కోరుతూ ఇండియన్ ఓవర్సీస్ చైర్మన్‌గా ఉన్న నాకు 32 దేశాలకు చెందిన భారతీయ దౌత్యవేత్తలు, విద్యావేత్తలు, వ్యాపారులు, నేతలు, అంతర్జాతీయ మీడియా, ఇతరుల నుంచి విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి. స్వల్ప

మిగతా 2లో...

## పేదలకు విద్యను దూరం చేస్తున్నారు

- 1,864 ప్రభుత్వ పాఠశాలలు మూసేసే కుట్ర
- కేటిఆర్, కొప్పుల విమర్శలు



హైదరాబాద్, (ఆగష్టు 31) : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని కాంగ్రెస్ సర్కార్ అస్తవ్యస్తం చేసిందని బీఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేప ట్టాక విద్యార్థులు లేరంటూ 1,864 ప్రభుత్వ పాఠశాలలు మూసేసే కుట్ర జరుగు తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. పేద, మధ్య తరగతి విద్యా ర్థులను విద్యకు దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల నియామకం, మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన ఆహారం అందించటంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ప్రమాదం అంచున ప్రభుత్వ విద్య ఉందని చెప్పుకొచ్చారు. ఇలాంటి పరిస్థితులు మంచివికావని హితవుపలికారు. ఇప్పటి కైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యలు తెలు సుకుని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని, ప్రభుత్వ విద్యను బలో పేతం చేసేందుకు విద్యా వేత్తలు, మంత్రు లతో కమిటీ ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలోగురుకుల పాఠశాల వ్యవ స్థను కనుమరుగు చేసే కుట్ర జరుగు తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురుకు ల పాఠశాలల్లో ఇప్పటి వరకు 34మంది విద్యార్థులు చనిపోయా రని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో...

## రాష్ట్రానికి రెడ్ అలర్ట్

### ఈ ప్రాంత ప్రజలు జాగ్రత్త..!



హైదరాబాద్, (ఆగష్టు 31) : తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. మధ్య బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడనం శనివారం ఉదయం వాయుగుండంగా మారింది. దీని ప్రభావంతో ఇవాళ, రేపు తెలంగాణ రాష్ట్రానికి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

2లో

## కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్‌రావు సంచలన ఆరోపణలు



హైదరాబాద్, (ఆగష్టు 31) : కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీమంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సంచలన విమర్శలు గుప్పించారు. మంత్రి ఉత్తమ్‌కి హరీష్‌రావు కౌంటర్ ఇచ్చారు. మాజీ సీఎం కేసీఆర్‌ను డెకాయిట్ అని ఉత్తమ్ సంభోదించడం ఆయన దిగజారుడు మనస్తత్వానికి నిదర్శనమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు (శనివారం) తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ... బూతులు మాట్లాడటంలో, అన్ పార్లమెంటరీ భాషను ఉపయోగించడంలో ముఖ్యమంత్రి రేవంత్‌కు తానేమి వెనుకబడలేనని నిరూపించాలనుకున్నావా ఉత్తమ్..? అని ప్రశ్నించారు. పేరేమో ఉత్తమ్ కుమార్.. మాట తీరేమో మూసీ ప్రవాహం అని హరీష్‌రావు విమర్శలు చేశారు.

ప్రక్షాళన చేయాలి..

"రేవంత్ నోటితో పాటూ ఉత్తమ్ నోరు కూడా

మిగతా 2లో

## ప్రాజెక్టులను ఉపయోగించుకోలేని దద్దమ్మలు



- ముందు సాగునీటి సమస్యలు పరిష్కరించండి
- జన్మలో ఉత్తమ్ సిఎం కాలేడు: జగదీశ్ రెడ్డి

సూర్యాపేట, (ఆగష్టు 31) : ఏళ్లుగా కట్టిన ప్రాజెక్టుల నుండి నీటిని అందించడం చేతగాక అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు' అంటూ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నీళ్ళ కోసం, విద్యుత్ కోసం ధర్నాలు జరుగుతున్నాయని.. ముందు వాటి గురించి మాట్లాడాలని హితవుపలికారు. తిట్ల దండకం మాట్లాడితే చివాట్లు తప్ప ఉత్తమ్ సీఎం కాలేరన్నారు. మంత్రి పదవిపై ఉత్తమ్ పునరాలోచనల చేయాలంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనాల్సిన మాటలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తమపై వాడుతున్నారని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ "నీ కంటే వెనక వచ్చి సీఎం పదవి గుంజుకుంటే చేతగాని దద్దమ్మ ఉత్తమ్ అంటూ విమర్శలు గుప్పించారు. సాగునీటి ధర్నాలు ఇలానే కొనసాగితే యాసంగి నాటికి ప్రజల్లో తిరగలేరన్నారు. ప్రజా ధనంతో హెలికాప్టర్లలో తిరుగుతూ ఉత్తమ్ సొల్లు మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. సాగు నీరు అందించలేక ఇరిగేషన్ మంత్రిగా ఉత్తమ్ విఫలం అయ్యారన్నారు. చేతకాకపోతే మంత్రి పదవిపై ఉత్తమ్ పునరాలోచన చేయాలన్నారు.

2లో

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## పెన్షన్ చిక్కుల్లో ప్రభుత్వాలు, పార్టీలు

కేంద్రంలోని అధికార పక్షంతో సహా రాజకీయ పార్టీలు, ముఖ్యమంత్రులు ఇప్పుడు ఒక ఉభయ సంకటంలో ఉన్నారు. వారు ఎదుర్కొంటున్న సందిగ్ధత పెన్షన్ (పింఛన్) పథకానికి సంబంధించినది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక కొత్త పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టింది. యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్) అనే ఆ కొత్త పింఛన్ పథకం వచ్చే ఆర్థిక సంవత్సరం (1, ఏప్రిల్, 2025) నుంచి అమలులోకి వస్తుంది. 'ఇది ఉద్యోగుల గౌరవం, ఆర్థిక భద్రతకు భరోసా ఇచ్చే పథకం' అని ప్రధాని మోదీ అన్నారు. ఉద్యోగ విరమణ వయసు దాటిన భారత పౌరులు అందరూ పెన్షన్ పొందడం లేదు. ఆ మాటకొస్తే అసలు ఎటువంటి పింఛన్ పొందనివారే దేశ జనాభాలో అత్యధికంగా ఉన్నారు. కారణమేమిటి? ఒక పౌరుడికి అతని వృద్ధాప్యంలో పెన్షన్‌ను ప్రసాదించే సామాజిక భద్రతా సదుపాయం ఏదీ మన దేశంలో లేదు ప్రైవేట్ రంగంలో ఉద్యోగులుగా ఉన్న కోట్లాది పౌరులు ఉద్యోగ విరమణ అనంతరం ఎటువంటి పింఛన్‌కు నోచుకోవడం లేదు. చివరకు దేశ సరిహద్దులను కాపాడే సాయుధ బలగాలలోని స్వల్ప కాలిక సర్వీస్ కమిషన్డ్ అధికారులకు సైతం పెన్షన్ సదుపాయం లేదు. దేశ ప్రజల సగటు జీవిత కాలం తక్కువగా ఉన్నప్పుడు పెన్షన్ ఒక సమస్య కాలేదు. ఆ సామాజిక భద్రతకు ఎవరూ ప్రాధాన్యమివ్వలేదు. కొద్ది మంది మాత్రమే పెన్షన్ పొందేవారు. ఉద్యోగ విరమణ అనంతరం దీర్ఘకాలం జీవించే వారూ తక్కువే. 1947లో స్వతంత్ర భారతదేశం ఆవిర్భవించినప్పుడు భారతీయుల సగటు జీవితకాలం కేవలం 35 సంవత్సరాలు మాత్రమే. ఇప్పుడు మన సగటు ఆయుర్దాయం 70 సంవత్సరాలకు పై మాటే. ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ చెల్లించాల్సిన బాధ్యత సగటున పది లేదా పన్నెండు సంవత్సరాల దాకా ఉంటుంది. కుటుంబ పెన్షన్ సదుపాయముంటే అతడు/ ఆమె చనిపోయిన తరువాత భార్య/ భర్తకు పెన్షన్ చెల్లించడం తప్పనిసరి అవుతుంది. ఈ కారణంగానే చాలా మంది యజమానులు పెన్షన్ కల్పనకు విముఖత చూపడం కద్దు. అయితే ఉద్యోగులు విధిగా పెన్షన్‌ను కోరుకోవడం కూడా అంతే కద్దు. ఇది అత్యంత సహజం. ఉద్యోగులు పెన్షన్‌ను కోరుకోవడం పూర్తిగా సమర్థనీయం. సుదీర్ఘకాలం, విధేయంగా సేవలు అందించిన తరువాత జీవన భద్రతకు పెన్షన్ అవసరం. పెన్షన్ అనేది వాయిదా వేసిన వేతనం. మరింత స్పష్టంగా చెప్పాలంటే పెన్షన్ ఒక హక్కు. ఈ హక్కు ప్రతి పౌరుడికీ ఉండాలి. విశ్రాంత జీవితంలో గౌరవప్రదంగా, భద్ర భావనతో జీవించేందుకు పెన్షన్ అనేది ఒక సుగమ బాట. ప్రభుత్వోద్యోగుల విషయంలో 'పెన్షన్ హక్కు' వాదన గెలిచింది. అది సరైన వాదన. కనుక న్యాయమైన తీర్పు. మరి పెన్షన్ హక్కు లేని వారి మాట ఏమిటి? (ఇటువంటి వారే దేశ జనాభాలో అత్యధికంగా ఉన్నారని మనం మరచిపోకూడదు). ఆ ప్రశ్నకు సమాధానం పెన్షన్ హక్కును ఆ అసంఖ్యాక పౌరులకు కూడా కల్పించడమే అని నిస్సంకోచంగా చెప్పి తీరాలి. నిజానికి మన సమాజంలోని అన్ని వర్గాలవారూ ప్రయోజనం పొందేలా ఒక సార్వజనీన పెన్షన్ పథకం ఉండి తీరాలి. ప్రభుత్వోద్యో గులకు ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ భరోసా సంపూర్ణంగా, సుస్థిరంగా లభించిన తరువాత స్థిరపడిన తరువాత బీమా చేసిన కనీస పింఛన్ భావన కూడా ప్రభవించి బలపడింది. ఈ భావన ప్రకారం ఉద్యోగ కాలం చివరి సంవత్సరంలో పొందిన మూల వేతనం కరువు భత్యం (బేసిక్ శాలరీ ం డీఏ)లో 50 శాతాన్ని పెన్షన్‌గా చెల్లించేందుకు నిర్ణయం జరిగింది. 2004లో పాత పింఛన్ పథకం (ఓల్డ్ పెన్షన్ స్కీమ్ – ఓపీఎస్) స్థానంలో కొత్త పింఛన్ పథకం (న్యూ పెన్షన్ స్కీమ్ – ఎన్‌పీఎస్) అమలులోకి వచ్చింది. ఈ ఎన్‌పీఎస్, పెన్షన్ సదుపాయం రెండు ఆధారాలకు భంగం కలిగించింది: నాన్ కంట్రిబ్యూటరీ డిఫైన్డ్ బెనిఫిట్ స్కీమ్ (దీని ప్రకారం ఉద్యోగి రిటైర్మెంట్ ప్రయోజనాలకు అవసరమైన మొత్తాన్ని పూర్తిగా ప్రభుత్వమే చెల్లించాలి. ఉద్యోగి ఏమీ చెల్లించనవసరం లేదు)ను పూర్తిగా ఒక డిఫైన్డ్ కంట్రిబ్యూషన్ స్కీమ్ (దీని ప్రకారం పెన్షన్ కోసం ఉద్యోగి, ప్రభుత్వమూ నిర్దిష్ట మొత్తాలను పెన్షన్‌కై చెల్లించవలసి ఉంటుంది. ప్రావిడెంట్ ఫండ్ మేనేజర్లు ఆ సొమ్మును మదుపు చేసి, వచ్చే రాబడి, పన్ను మినహాయింపుతో ఉద్యోగి పెన్షన్ మొత్తాన్ని నిర్ణయిస్తారు)కు మార్చి వేసిందిబీ కనీస పెన్షన్ భావనను ఎన్‌పీఎస్ పూర్తిగా త్యజించింది. ఎన్‌పీఎస్‌ను మరింత సులభరీతిలో వివరిస్తాను: ఎన్‌పీఎస్‌లో ఉద్యోగులు తమ మూలవేతనంలో 10 శాతాన్ని పెన్షన్ కోసం చెల్లిస్తారు. ప్రభుత్వం కూడా తన వంతుగా 10 శాతం మొత్తాన్ని జమ చేస్తుంది. ఇలా జమ చేసిన డబ్బుతో ప్రభుత్వం ఎంపిక చేసిన బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలకు చెందిన ఫండ్ మేనేజర్లు వివిధ మార్గాల్లో మదుపు చేస్తారు. ఆ మదుపుల ద్వారా వచ్చే రాబడి ఒక్కోసారి ఒక్కో విధంగా ఉంటుంది. ఇంత రాబడి వస్తుందనే భరోసా ఉండదు. ఈ కారణంగానే ఉద్యోగులు ఎన్‌పీఎస్‌ను వ్యతిరేకించారు. పెద్ద ఎత్తున నిరసనలు ప్రజ్వరిల్లాయి. నాటి ప్రధాని వాజపేయి ఉద్యోగుల ఒత్తిడికి లొంగలేదు. ఆయన తరువాత ప్రధానమంత్రి అయిన మన్మోహన్‌సింగ్ కూడా ఎన్‌పీఎస్ అమలుకే కట్టుబడి ఉన్నారు. పది సంవత్సరాల పాటు ఉద్యోగుల డిమాండ్‌ను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తూ వచ్చారు.

## పట్టాలకెక్కిన మరో మూడు కొత్త వందే భారత్ రైళ్లు

ఆదా అవుతుందని మోదీ చెప్పారు. ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక వెంబడి కెనెక్టివిటీని మరింత పెంచే మూడు వందే భారత్ రైళ్ల ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారంనాడు ప్రారంభించారు. మీరట్ సిటీ–లక్నో, మధురై–బెంగళూరు, చెన్నై ఎగ్మోర్–నాగర్‌కోయిల్ మధ్య ప్రయాణించే ఈ కొత్త రైళ్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని ప్రారంభించినట్టు రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మ నిర్భర్ భారత్' చర్యల్లో భాగంగా కొత్త రైళ్లతో మరింత వేగం, సౌకర్యవంతమైన ప్రయాణం సాకరమవుతుందని పేర్కొంది. 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా వందే భారత్ రైళ్లను తొలిసారిగా 2019 ఫిబ్రవరి 15న ప్రవేశపెట్టారు. సౌకర్యవంతమైన ప్రయాణం, వేగవంతమైన ప్రయాణం కోసం తీసుకువచ్చిన వచ్చిన ఈ రైళ్లు ప్రస్తుతం 100కు పైగా రాకపోకలు సాగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా 280 జిల్లాలను కలుపుతూ ప్రయాణం సాగిస్తున్నాయి. –మీరట్ సిటీ–లక్నో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ : మీరట్‌ను లక్నోతో కలిపే తొలి వందే భారత్ రైలు ఇది. పర్యాటకాన్ని పెంచేందుకు, రాష్ట్ర రాజధానితో వేగవంతమైన అనుసంధానం వల్ల స్థానిక పరిశ్రమలకు ఈ రైలు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. –మదురై–బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్: మదురై టెంపుల్ సిటీని బెంగళూరు కాస్మో పాటిటలన్ హబ్‌ను కలుపుతుంది. దీంతో వాణిజ్యం, విద్య, తమిళనాడు–కర్ణాటక మధ్య ఉద్యోగుల రాకపోకలకు మరింత సౌకర్యం కలుగుతుంది. చెన్నై ఎగ్మోర్–నాగర్‌కోయిల్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్: ఈ ప్రాంతంలో తొలి వందే భారత్ సర్వీస్ ఇది. తమిళనాడులోని 726 కిలోమీటర్లను కలుపుతూ 12 జిల్లాల మీదుగా వెళ్తుంది. యాత్రికులు, స్థానికులకు మెరుగైన ట్రావెల్ సదుపాయాన్ని అందిస్తుంది. కాగా, ఈ వందే భారత్ రైళ్లలో కవచ్ టెక్నాలజీ, రొటేటింగ్ చైర్స్, ఫ్రెండ్లీ టాయిలెట్స్, ఇంటిగ్రేటెడ్ బ్రయిలె సిగ్నేజెస్ వంటి అడ్వాన్స్‌డ్ ఫీచర్లు కల్పించారు.

## టూరిజంపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్

టూరిజం హబ్‌ని నిర్మించడానికి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. రాష్ట్రంలో ఉన్న బౌద్ధ పర్యాటక స్థలాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు రచిస్తున్నారు. దేశ విదేశాల్లోని బుద్ధిస్టులను ఆకట్టుకునేలా బుద్ధవనంలో ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం నెలకొల్పే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్త టూరిజం పాలసీలో భాగంగా తెలంగాణలో చారిత్రకంగా పేరొందిన ఫణిగిరి, నేలకొండపల్లి, నాగార్జునసాగర్ బౌద్ధ క్షేత్రాలతో పాటు హుస్సేన్ సాగర్‌లోని బుద్ధ విగ్రహాన్ని ఒకే టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వదేశీ దర్శన్ 2.0 స్కీమ్‌లో భాగంగా బుద్ధవనం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రానికి డీపీఆర్‌ను పంపించింది. రూ.25 కోట్ల అంచనాలతో బుద్ధవనంలో బుద్ధిస్ట్ డిజిటల్ మ్యూజియం అండ్ ఎగ్జిబిషన్, డిజిటల్ ఆర్కివ్స్ ఏర్పాటు చేయాలని అందులో ప్రతిపాదించింది. వీటితో పాటు తాజాగా ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియాన్ని ఈ ప్రణాళికలో పొందుపరచనుంది. ఇందులో భాగంగా నాగార్జునసాగర్ బుద్ధవనాన్ని టూరిజం, స్పిర్చువల్ డెస్టినేషన్ సెంటర్‌గా తీర్చిదిద్దనున్నారు. నాగార్జున సాగర్ డ్యామ్ అందాలతో పాటు పరిసరాల్లోని బుద్ధవనాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. నాగార్జున సాగర్ సందర్శనకు వెళ్లే పర్యాటకులు బ్యాక్ వాటర్ వరకు బోట్‌లో విహారించే ఏర్పాట్లను పునరుద్ధరించాలని నిర్ణయించారు. దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు ఆకర్షించేందుకు అనువైన టూరిజం ప్యాకేజీలు రూపొందిస్తారు. హైదరాబాద్ నుంచి నాగార్జున సాగర్ వరకు ఫోర్ లేన్ రోడ్ నిర్మిస్తారు. ఈ రహదారికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## పాడైన హెలికాప్టర్

గాలుల తీవ్రత కారణంగా ఎమ్ఐ–17 మార్గమధ్యంలో ఉండగానే అదుపు తప్పే పరిస్థితి వచ్చిపడింది. దీంతో, పైలట్ ముందుజాగ్రత్తగా పాడయిన హెలికాప్టర్‌ను నిర్మానుష్య ప్రదేశంలో జారవిడిచారు. ఈ మేరకు రుద్రప్రయాగ్ జిల్లా టూరిజం అధికారి రాహుల్ చౌబే ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. "ఎమ్ఐ–17 హెలికాప్టర్ కొద్ది దూరం ప్రయాణించగానే అదుపు తప్పే పరిస్థితి వచ్చింది. పాడయిన హెలికాప్టర్‌ను అది మోయలేక పోయింది. ఆ సమయంలో గాలులు కూడా తీవ్రంగా ఉన్నాయి. దీంతో, పైలట్ హెలికాప్టర్‌ను జార విడిచారు" అని చౌబే తెలిపారు. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో మనుషులు, లగేజీ లేవన్నారు. విషయం తెలిసిన వెంటనే అత్యవసర సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారని అన్నారు. ఈ హెలికాప్టర్‌తో గతంలో ప్రయాణికులను కేదార్‌నాథ్ ఆలయానికి తీసుకెళ్లేవారని తెలిపారు. సాంకేతిక లోపం కారణంగా మే నెలలో ఒకసారి ఇది కేదార్‌నాథ్ హెలిప్యాడ్ సమీపంలో అత్యవసరంగా దిగిపోవాల్సి వచ్చిందని కూడా వెల్లడించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ట్రెక్కింగ్ మార్గంలో ఆటంకాలు ఏర్పడటంతో కేదార్‌నాథ్‌కు భక్తుల రాక తగ్గిపోయింది. గౌరికుండ్ నుంచి కేదార్‌నాథ్ మార్గంలో వర్షాలకు కొండచరియలు విరిగి పడటంతో వేల మంది ప్రయాణికులకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఎక్కడివారు అక్కడే నిలిచిపోవాల్సి వచ్చింది. రోడ్డు మార్గం మూసుకుపోవడంతో భక్తులు హెలికాప్టర్ల ద్వారా కేదార్‌నాథ్‌కు చేరుకుంటున్నారు. మే నెల 10 నుంచి చార్‌ధామ్ యాత్ర ప్రారంభం కాగా ఇప్పటివరకూ సుమారు 33 లక్షల మంది కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రి ఆలయాలను సందర్శించారు.

## ప్రాజెక్టులను ఉపయోగించుకోలేని దద్దమ్మలు

కాళేశ్వరం నీటిని అందించకపోతే కాంగ్రెస్ నాయకులకు రైతులతో దెబ్బలు తప్పవని హెచ్చరించారు. రైతాంగ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. త్వరలోనే కేసీఆర్ కార్యాచరణ వివరాలు వెల్లడిస్తామని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. ఉత్తమ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి హెచ్చరించారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని జరిగిందంటూ మాజీ సీఎం కేసీఆర్‌పై ఆయన ఉపయోగించిన పదజాలంపై తీవ్రంగా స్పందించారు. పట్టపగలు నోట్లకట్టలతో దొరికిన దొంగలు మీరేనని.. రేవంత్‌ని అనాల్సిన మాటలు ఉత్తమ్ కుమార్‌రెడ్డి బీఆర్‌ఎస్‌పై వాడుతున్నారని విమర్శించారు. రేవంత్‌ని అనడం చేతగాక కేసీఆర్‌పై ఏడుస్తున్నారన్నారు. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన మీరు డెకాయిట్లని.. పదేళ్లు ప్రజాసంక్షేమం కేసీఆర్ పాటుపడ్డారన్నారు. ఉత్తమ్ భాష మార్చుకోవాలని హితవు పలికారు. ఎప్పుడూ ఇలాంటి మాటలు కేసీఆర్ మమ్మల్ని మాట్లాడనివ్వలేదన్నారు. నీకంటే వెనక వచ్చిన వాడు సీఎం పదవి గుంజుకుంటే చేతగాని దద్దమ్మ ఉత్తమ్ అంటూ మండిపడ్డారు. రాష్ట్రంలోనే డెకాయిట్ల పరిపాలన సాగితుందని.. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ నాయకుల కమీషన్లు, దోపిడీ గురించి ప్రజలు చెబుతారన్నారు. ఏళ్లుగా కట్టిన ప్రాజెక్టుల నుంచి నీటిని అందించడం చేతగాక అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారన్నారు. నీటి కోసం, విద్యుత్ కోసం ధర్నాలు జరుగుతున్నాయని.. ముందు వాటి గురించి మాట్లాడాలన్నారు. అడ్డగోలుగా మాట్లాడితే నిన్న రేవంత్‌కి పడ్డ చీవాట్లు ఉత్తమ్‌కి తప్పవన్నారు. తిట్ల దండకం మాట్లాడితే చీవాట్లు తప్ప ఉత్తమ్ సీఎం కాలేరన్నారు. సాగునీటి ధర్నాలు ఇలానే కొనసాగితే యాసంగి నాటికి ప్రజల్లో తిరగలేరన్నారు. కాళేశ్వరం నీటిని అందించకపోతే కాంగ్రెస్ నాయకులకు రైతులతో దెబ్బలు తప్పవని.. రైతాంగ సమస్యలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఆదుకోవాలని రైతుల నుండి విజ్ఞప్తులు వస్తున్నాయని.. త్వరలోనే రైతాంగ సమస్యలపై కేసీఆర్ కార్యచరణ ప్రకటిస్తారన్నారు. ప్రభుత్వం మెడలు వంచి రైతులను ఆదుకునేలా చేస్తామన్నారు.

## పేదలకు విద్యను దూరం చేస్తున్నారు

ఇందుకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మండిపడ్డారు. పేదపిల్లలు చనిపోతే కాంగ్రెస్ సర్కార్‌కు పట్టింపే లేదని ధ్వజమెత్తారు. పాలమాకులలో పిల్లలు కారం తిండి తినలేక రోడడెక్కారని మండిపడ్డారు. ఇలాంటి ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని, గురుకులాల్లో మౌలిక సదుపాయాలపై రివ్యూ చేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. గురుకులాల్లో నాణ్యమైన తిండి పెట్టడం లేదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పిల్లలు చదువుతున్నారనే నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహించారు. సీఎం రేవంత్ రెడ్డి బడాయి మాటలు చెప్పడం తప్ప చేతలు మాత్రం లేవని ధ్వజమెత్తారు.

## రాహుల్ గాంధీ మూడ్రోజుల అమెరికా పర్యటన

పర్యటన కోసం రాహుల్ అమెరికా వస్తున్నారు" అని తెలిపారు. 8న ఢల్లాస్, 9–10 తేదీల్లో వాస్టింగ్టన్ డీసీలు ఉంటారని, టెక్సాస్ యూనివర్శిటీ విద్యార్థులు, విద్యావేత్తలు, కమ్యూనిటీ ప్రజలతో ఇంటరాక్షన్ ఉంటుందని, పలువురు టెక్రోక్రాట్లను కలుసుకునంటారని, డల్లాస్ ప్రాంత నేతలతో డిన్నర్‌లో పాల్గొంటారని తెలిపారు. ఆ మరుసటి రోజు వాషింగ్టన్ డీసీలో కూడా నేషనల్ ప్రెస్ క్లబ్ సహా పలువురితో సమావేశమవుతారని, రాహుల్ అమెరికా పర్యటన విజయవంతం చేయడానికి తామంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని చెప్పారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్‌రావు సంచలన ఆరోపణలు

ప్రక్షాళన చేయాల్సి ఉంది. జలయజ్ఞంలో ఈపీసీ కాంట్రాక్ట్ పద్ధతిని ప్రవేశపెట్టి ఇష్టమున్నట్లు ప్రాజెక్టుల అంచనా విలువలను పెంచేసి, ఏజెన్సీలకు మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టి, నిబంధనలకు విరుద్ధంగా సర్వే, డిజైన్ అడ్వాన్స్‌లను 0.5 శాతం నుంచి 3.5 శాతానికి పెంచి తెలంగాణను డెకాయిట్ చేసింది ఎవరు? వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నదెవరు? మీరు కాదా ఉత్తమ్ ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.17 వేల కోట్ల నుంచి తట్ట మట్టి ఎత్తకుండానే రూ.40 వేల కోట్లకు పెంచుకున్న సంగతిని మరచిపోయావా ఉత్తమ్.. ఇగో మీ కాంగ్రెస్ డెకాయిట్ గురించి ఇప్పటికే ఎన్నోసారు చెప్పి ఉన్నా. మళ్లీ గుర్తు చేస్తున్నాను" అని హరీష్‌రావు తెలిపారు.

అడ్వాన్స్‌లు దండుకున్నారు..

"తుమ్మిడిహట్టి బ్యారేజి నిర్మాణానికి మహారాష్ట్రతో ఎలాంటి ఒప్పందం చేసుకోకుండానే ప్రాజెక్టు పనులని 7 లింకులు, 28 ప్యాకేజీలుగా విభజించి టెండర్లు ఖరారు చేసి తలను వదిలేసి తోక దాకా ఏక కాలంలో పనులని ప్రారంభించి అడ్వాన్స్‌లు దండుకున్నది మీరు కాదా? 2010లో కేంద్ర ప్రభుత్వానికి డీపీఆర్?ని రూ.40,300 కోట్లకు సవరించి పంపింది నువ్వు మంత్రిగా ఉన్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కాదా" అని హరీష్?రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

## రాష్ట్రానికి రెడ్ అలర్ట్.. ఈ ప్రాంత ప్రజలు జాగ్రత్త..!

ప్రస్తుతం బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోందన్నారు. ఆదివారం తెల్లవారుజామున కళింగపట్నం, విశాఖపట్నం, గోపాల్‌పూర్ తీర ప్రాంతాల్లో తీరం దాటే అవకాశం ఉందన్నారు. ఈ వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రానికి రెడ్ అలర్ట్ జారీ చేశారు. ముఖ్యంగా నల్లగొండ, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నారాయణ పేట జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. అలాగే, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. శనివారం నాడు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్నారు. తెలంగాణలో గంటకు 30–40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. కాగా, ఇప్పటి వరకు నారాయణపేటలో అత్యధికంగా 13 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది.

రెడ్ అలర్ట్ ప్రకటించిన జిల్లాలివే..

కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్త గూడెం, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. ఇక ఆదిలాబాద్, కొమరం భీం అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సూర్యాపెట, మహబూబ్‌నగర్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నగర్ కర్నూల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

## తిరుపతి జిల్లాలో 3 కేంద్రాలు

తిరుపతి, **ఆగస్టు 31 :** సెప్టెంబర్ 1 వ తేదీన నిర్వహించనున్న యుపిఎస్సి కంబైండ్ డిఫెన్స్ సర్వీసెస్, నేషనల్ డిఫెన్స్ అకాడమి & నావెల్ అకాడమి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని డి ఆర్ ఓ చాంబర్ నందు యూపీఎస్సీ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. తిరుపతిలో మూడు పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తున్నామని, ఈ పరీక్షలను ఉదయం, మధ్యాహ్నం నిర్వహించనున్నారని, 821 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# భారీ వర్షాలు కారణంగా నేలమట్టం అయిన ఇల్లు



తెలంగాణ ముచ్చట్లు నూగూరు వెంకటాపురం ములుగు జిల్లా : మండలంలోని మొర్రవానిగూడెంగ్రామపంచాయతీలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఇల్లు కూలి నేలమట్టం అయినా ఇంటిని రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఆర్ ఐ మల్లయ్య సందర్శించారు కూలీల ఇంటికి తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్థిక సహాయం అందజేస్తామని తాసిల్దార్ లక్ష్మీరాజయ్య తెలియజేయడం జరిగింది.

# "భారీ"ష్ పట్ల అప్రమత్తంగా ఉండాలి...!

## - ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచన



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :రాబోయే రెండు మూడు రోజుల పాటు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిందని కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లను సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితిని అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.

# విద్యార్థుని, విద్యార్థులకు ఫోక్సో యాక్ట్, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల పై అవగాహన

## - జిల్లా మహిళా సాధికారిక జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: పెద్దమందడి మండలం మది గట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా మహిళా సాధికారిక జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో శ్రీవాణి పోక్సో యాక్ట్ 2012, సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాల గురించి విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. రోజురోజుకు మైనర్ బాలికలపై జరుగుతున్నటువంటి తరుణంలో ఫోక్సో యాక్ట్ 2012 జీవితకాల శిక్షలు పడే అవకాశాలు ఉన్నాయని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు మాదకద్రవ్యాల పాడిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, అలాగే సైబర్ నేరాలపై బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై శ్రీవాణి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం(%ణఎజుఔ%) జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి విద్యార్థినీ విద్యార్థులకు ఫోక్సో యాక్ట్ 2012 సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు గురించి వివరించడం జరిగింది

# మాదిగలకు 12% రిజర్వేషన్ ను బే షరతుగా అమలు చేయాలి



కాజిపేట్ తెలంగాణ ముచ్చట్లు : ఎస్సీ వర్గీకరణ విషయమై సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12% రిజర్వేషన్లు బేషరతుగా అమలు చేయాలని అఖిలపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కాజీపేటలోని బాల వికాస్ కేంద్రంలో మాదిగల హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు మైసా. ఉపేందర్ అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీ, ప్రజాసంఘాల, కుల సంఘాల నాయకులతో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిలుగా మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి. రవి, వరంగల్ అర్బన్ జిల్లా పరిషత్ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉద్యోగ నోటిఫికేషన్ లో మాదిగ లకు అన్యాయం జరగకుండా వెంటనే ప్రభుత్వం చొరవ చేసుకొని మాదిగలకు ఉద్యోగ విద్య రాజకీయ రిజర్వేషన్లు 12% కు పెంచి అమలు చేయాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో టి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బోట్ల. బిక్షపతి మాదిగ, జనగాం నర్సింగ్, ఉద్యోగ సంఘాల నాయకులు గోవింద్, నవీన్ కుమార్, వీరస్వామి, బండ శ్రీనివాస్, జన్ను మధు, గంగారపు అమృత రావు, ఆరూరి రంజిత్, పరంజ్యోతి లతోపాటు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలవమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ శాఖ మన్ననలు పొందారని పోలీస్ కమిషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

**ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు**

సిహెచ్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ , కె. వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ, వి. రామారావు, ఏఎస్ఐ, డి.వి. నారాయణ, ఏఎస్ఐ, షేక్. బీజాపూర్ ఫరూక్, ఏఆర్ఎస్ఐ,టి. వెంకటేశ్వర్లు, హెచ్ సి, ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ ఐ కామరాజు , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండండి :మంత్రి తుమ్మల ఆదేశం



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం నుంచి ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలవాసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎప్పటికప్పుడు జిల్లాలోని పరిస్థితులపై సమీక్షిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువులు కుంటలు పొంగిపొర్లుతున్న క్రమంలో ఆయా ప్రాంతాల్లో ప్రజలు సంచరించకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు సూచనలు చేయాలన్నారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు హెడ్ క్వార్టర్ వదలకుండా ఆయా ప్రాంతాల్లో సిబ్బందికి సూచనలు చేస్తూ ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టరేట్లో, మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అందుబాటులోంచిన హెల్ప్ లైన్ సెంటర్లను సంప్రదించాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లోనీ ప్రజలు భారీ వర్షాల వల్ల గతేడాది ఇబ్బందులు పడ్డారని, అలాంటి ప్రాంతాల్లోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు.


# భారీ వర్షాలకు మండలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - పెద్దమందడి ఎస్సై శివకుమార్



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దమందడి ఎస్సై శివకుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రజలు బయటకి వెళ్ళరాదు, విద్యుత్ స్తంభాలు ముట్టరాదు, చెరువులు అలువులు వంపులు దగ్గర రైతుల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.వ్యవసాయ పొలాల దగ్గర బోరు మోటర్ దగ్గర రైతులు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా మట్టి మిద్దెలో ఉండరాదని భారీ వర్షాల కారణ వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలను కోరారు.

# ప్రజ్ఞా వికాస్ ప్రతిభా పరీక్షలో శ్రీ ఆదర్శ విద్యార్థి ప్రతిభ



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి అనుబంధ ప్రజ్ఞా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్లో పదో తరగతి చదువుతున్న జక్కుల నవనీత్ ప్రధమ బహుమతి సాధించాడు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో పాఠశాల విద్యార్థులలో సృజనాత్మకతను వెలుగు తీయడం కోసం వ్యాసరచన, చిత్రలేఖనం, పోటీలు ఇటీవల నిర్వహించినారు. ప్రతి జిల్లా నుండి ఆయా విభాగాల్లో ప్రథమా తృతీయ బహుమతులు సాధించిన ఆరుగురు విద్యార్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినారు. ఖమ్మం జిల్లా నుండి వ్యాసరచన విభాగములో శ్రీ ఆదర్శ విద్యాలయం నాగులవంచ విద్యార్థి జక్కుల నవనీత్ ప్రథమ స్థానం సాధించిచాడు. జిల్లాస్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులకు సెప్టెంబర్ 2న హైదరాబాద్ ముచ్చింతాల్లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించబడతాయి. అదే రోజు జక్కుల నవనీత్ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా రూ.6 వేలు నగదు పురస్కారం, ప్రశంసా పత్రాన్ని అందుకోనున్నాడు .ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో విద్యార్థి నవనీత్ ను పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ , ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

# మాజీ సర్పంచ్ ఎల్లయ్య భౌతిక దేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల : దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడవెండి గ్రామ ప్రథమ సర్పంచ్ కొమ్మగళ్ల ఎల్లయ్య (70) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు శుక్రవారం హైద్రాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.ఆయన పార్థివదేహాన్ని వారి స్వగ్రామైన కడవెండి కి తీసుకురాగా శనివారం ఎల్లయ్య భౌతిక దేహంపై గులాబీ కండువా కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్ కడవెండి గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్ సీనియర్ నాయకులు ఎరువ రైఫిల్ రెడ్డి దరగాని రాములు కోల యాదయ్య జేరిపోతుల సాయిలు పడమటింటి కొమురయ్య కాశబోయిన నగేష్ బాషిపాక రాములు అంజయ్య కుమార్ కత్తుల సుధాకర్ మండల యువజన నాయకులు సులుగూరి మహేష్ బాషిపాక అశోక్ ఉడుత రాజుకుమార్ అరవింద్ సురేష్ చింటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కడియం కావ్య ను కలిసిన పెద్దమడూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల :** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్యను శనివారం హనుమకొండలోని వారి స్వగృహంలో పెద్దమడూర్ మాజీ సర్పంచ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి నరసింహ కాంగ్రెస్ పార్టీ నాయకులు మునుగొండ పరశు రాములు గనుపాక నరసయ్య తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు.

# స్వేచ్ఛ పేరుతో మోసపోవద్దు!

## - 'నైతికతే నిజమైన స్వేచ్ఛ'
## - సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దేశవ్యాప్త జాగృతి ఉద్యమం
## - జమాఅతె ఇస్లామీ హింద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : 'నైతికతే నిజమైన స్వేచ్ఛ' మహిళా విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దేశవ్యాప్త జాగృతి ఉద్యమం నిర్వహిస్తుందని జమాఅతె ఇస్లామీ హింద్ ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్వేచ్ఛ.. అంటే కళ్లెంలేని గుర్రంలా ఇష్టమొచ్చినట్లు జీవించడమా.. లేట్ నైట్ పబ్ కల్చర్.. నచ్చినట్లు ఉండటం.. ఇదే ఇప్పుడు స్వేచ్ఛగా మారిపోయింది. ఎలాంటి హద్దులు లేకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడమే స్వేచ్ఛగా భావిస్తున్నారు. ఈ మితిమీరిన స్వేచ్ఛ ఎలాంటి అనర్థాలకు దారితీస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. నైతికత లేని స్వేచ్ఛ సమాజాన్ని ఎటు తీసుకెళుతుందో నిత్యం జరుగుతున్న ఘటనలే నిదర్శనం. నైతికంగా దిగజార్చే స్వేచ్ఛ నిజమైన స్వేచ్ఛ కాదు. స్వేచ్ఛ పేరుతో మన సంస్కృతి, సంప్రదాయాలపై జరుగుతున్న దాడిగా చెప్పొచ్చు స్వేచ్ఛ అనేది నైతికతకు పునాదులు వేయాలే కానీ, అనైతిక కార్యకలాపాలకు కారణం కాకూడదు. నైతిక సరిహద్దులలో ఉండే స్వేచ్ఛ మనిషిక రక్షణ కవచంలా ఉంటుంది. నైతిక పరిధి దాటిన స్వేచ్ఛ ఎన్నో అనార్థాలకు కారణమవుతుంది. మితిమీరిన స్వేచ్ఛతో బ్రతికే వారిపై ఎలాంటి ఆంక్షలు లేవు. వారినెవరూ ప్రశ్నించరు. కానీ నైతిక స్వేచ్ఛపై ఎన్నో ఆంక్షలు పెడుతున్నారు అన్నారు. ఖిల్లా అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ మాట్లాడుతూ ప్రజలైనా, సమాజమైన, ప్రభుత్వాలైనా నైతిక స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు చెప్పుకోవచ్చు. యువతను తప్పుదారిపట్టించే అర్ధనగ్న దుస్తులు ధరిస్తే ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేదు. ఇది అమ్మాయిల స్వేచ్ఛ అని అంతా గొప్పగా చెప్పుకుంటారు. అదే అమ్మాయిలు నైతికంగా, హుందాగా ఉండే హిజాబ్ ధరిస్తే మాత్రం ఎక్కడ లేని అభ్యంతరాలు పుట్టుకొస్తున్నాయి. నైతిక స్వేచ్ఛను పాటించేందుకు సుప్రీంకోర్టు మెట్టెక్కాల్సిన అవసరం ఏర్పడుతుందంటే పరిస్థితి ఎంతలా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇంద్రనగర్ అధ్యక్షురాలు హుస్నేన్ బీ మాట్లాడుతూ సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్న మితిమీరిన స్వేచ్ఛ అనర్థాల గురించి రాసుకుంటూ పోతే పేజీలు సరిపోవు. ముఖ్యంగా మన సొసైటీలో స్త్రీలు, అమ్మాయిలు, యువతులు స్వేచ్ఛ, సమానత్వం పేరుతో మోసపోతున్నారు. స్త్రీలను డబ్బు సంపాదించే యంత్రంగా, తమ వ్యాపార సామ్రాజ్యాన్ని పెంచుకునే సాధనంగా వాడుకుంటున్నారు. సమాజంలో ప్రబలుతున్న జాడ్యాలను అడ్డుకోవాలంటే స్వేచ్ఛ పేరుతో జరుగుతున్న దాడుల్ని అడ్డుకోవాలి అన్నారు. ఇస్లాంపేట అధ్యక్షురాలు ఖాసిమ షాహిన్ మాట్లాడుతూ క్యాంపెయిన్ లో భాగంగా నైతిక విలువలతో కూడిన స్వేచ్ఛ గురించి అవగాహన కల్పించడానికి మహిళలకు మరియు కాలేజీ విద్యార్థినిలకు ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పిస్తామని అన్నారు, నైతిక స్వేచ్ఛ గురించి, స్వేచ్ఛ పేరుతో జరుగుతున్న మోసాల గురించి కరపత్రాల ద్వారా వివరిస్తామని, నైతిక విలువల్ని ప్రోత్సహించే పలు వీడియో సందేశాలను సోషల్ మీడియాలో ప్రచారం కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు. విద్యావంతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జాగృతి ఉద్యమం లోగో ఆవిష్కరించడం జరిగింది. ఈ క్యాంపెయిన్లో పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, విద్యార్థినిలు పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సమీనా, నుసరత్, హాజీర సదఫ్, నాజియా తబస్సు , ఫర్జానా , నసీమా, జహీరా నూర్జహాన్ ఆరిఫా, ఫాతిమా పాల్గొన్నారు.

# "భారీ"ష్ తో బీ కేర్ ఫుల్

## - ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు
## - సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలని ఫోన్లో సూచన



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడా మరో రెండు నుంచి మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిందని కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజలందరని అప్రమత్తం చేయాలని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లను తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫోన్లో ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేయాలని సూచించారు. కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తెలుసుకోవాలని సూచించారు. భారీ వర్షాలతో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయని అందువలన అత్యవసరం అయితేనే ప్రజలు ఇంటి నుండి వచ్చేలా సూచనలు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుని వర్షాల వల్ల ఏర్పడే ఇబ్బందులను పరిష్కరించాలని సూచించారు. ఎప్పటికప్పుడు సంభందిత అధికారులతో మాట్లాడాలన్నారు. సహాయక చర్యలు అవసరమైతే చేపట్టే విధంగా ముందస్తు జాగ్రత్తగా ఉండాలని రెండు జిల్లాల కలెక్టర్లకు మంత్రి పొంగులేటి సూచించారు.

# కాంట్రాక్టర్ లైన్మెన్ రవి మృతికి కారకులైన లైన్మెన్లను సస్పెండ్ చేయాలి

## - బీఎస్పీ నాయకులు బసిరెడ్డి సంతోష్



వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు: మహబూబ్నగర్ జిల్లా అడ్డాకుల మండలానికి చెందిన విద్యుత్ కార్మికుడు రవి గతవారం విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది. శనివారం రవి దశదిన కర్మ కార్యక్రమానికి దేవరకద్ర బీఎస్పీ నాయకులు బసిరెడ్డి సంతోష్ రెడ్డి హాజరయ్యారు. అడ్డాకుల మండల పరిధిలో, కాటారం గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో, స్థానిక కాంట్రాక్టు లైన్ మెన్ ఎం.రవి విద్యుత్ పునరుద్ధించడానికి తిమ్మ పల్లెకు ఎల్సీ కావాలని, సబ్ స్టేషన్ లో డ్యూటీలో ఉన్న లైన్మెన్ గట్టప్ప, వెంకటేష్ విషయం తెలుపగా, వాళ్లు గుడిబండ కు ఎల్ సి ఇవ్వడం జరిగింది. వీళ్ళ నిర్లక్ష్యం కారణంగా ఏం.రవి ప్రాణం బలైపోయింది. కనుక, విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ఆరోజు డ్యూటీలో ఉన్న లైన్మెన్లను సస్పెండ్ చేయాలని దేవరకద్ర నియోజకవర్గ%శీ% బివిస్పీ పార్టీ నాయకులు బసిరెడ్డి సంతోష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


# పాలమూరులో హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చివేత సరికాదు

## - బీఆర్ఎస్ జిల్లా నాయకులు పానుగంటి సురేష్ కుమార్



వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు: హైడ్రా పేరుతో ప్రభుత్వం పాలమూరులో పేదల ఇండ్లను కూల్చివేతను బీఆర్ఎస్ జిల్లా నాయకులు పానుగంటి సురేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం సెలెక్టెడ్ దాడులు చేస్తున్నది బయటకు అక్రమ నిర్మాణాలన్నీ కూల్చుతాం అని చెబుతున్నా... తీసుకుంటున్న చర్యలు అనుమానాస్పదంగా ఉన్నాయి. హైడ్రా కార్యాలయమే అలుగులో ఉందని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు .. నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ పార్క్ ఎఫ్ టీ ఎల్ పరిధిలో ఉన్నాయి ఏపీ సరిదిద్దగలం ? ఏవి సరిదిద్దలేం ? అన్న విచక్షణ లేకుండా తీసుకుంటున్న ప్రభుత్వ చర్యల మూలంగా ప్రజలు బాధితులు అవుతున్నారు. పాలమూరులో 75 మంది దివ్యాంగులు, దళితులైన పేదల ఇండ్లు కూల్చడం దుర్మార్గం. ఇండ్ల కూల్చివేతలో డ్యూ ప్రాసెస్ ఆఫ్ లాను ప్రభుత్వం పాటించలేదు రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు అని చెప్పి హామీ ఇచ్చారు. 9 నెలలైనా రాష్ట్రంలో ఎక్కడా ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు .. పాలమూరులో పేదల ఇండ్లు కూల్చేశారు. ఆ నిర్మాణాలు అక్రమం అయితే వారికి ప్రత్యామ్నాయం చూయించకుండా ఎలా కూలుస్తారు ? కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్నదానికి పూర్తి విరుద్ధంగా ఉంది రైతుభరోసా రూ. 15 వేలు అన్నారు .. రైతుబంధు రూ. 10 వేలకే దిక్కులేదు రూ. 4 వేల ఆసరా ఫించన్ అన్నారు .. రూ. 2 వేల ఫించన్లకే దిక్కులేదు గురుకులాల విద్యార్థులే కాదు .. గురుకులాల ఉపాధ్యాయులు కూడా నేడు రోడ్డెక్కారు. రాష్ట్రంలో 9 ఏండ్లుగా లేని ఉద్యోగుల జేఏసీ కాంగ్రెస్ 9 నెలల పాలనలో ఏర్పడింది. అందరికీ రుణమాఫీ అని కొందరికే చేయడంతో రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని ఓట్లు దండుకుని నిరుద్యోగులు, విద్యార్థులకు టోకరా పెట్టారు .రేవంత్ ప్రభుత్వ 9 నెలల పాలన చూస్తుంటే పనిగట్టుకుని సొంత పార్టీని ముంచే ప్రత్యేక ప్రణాళిక ఏమైనా ఉందా ? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఎవరికి ఏ కారణం చేత వచ్చినా దానిని నిలబెట్టుకోవడానికి నానా ప్రయత్నాలు, అధ్యయనాలు చేసి తెలుసుకుంటారు కానీ 9 నెలల పాలనలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే దేనికి సంకేతమో అర్థం కావడం లేదు .ప్రజలను బాధితులను చేయడానికి పాలకులు ఉండరు కాంగ్రెస్ ప్రభుత్వ చర్యల మూలంగా ప్రజల విశ్వాసం కోల్పోవడమే కాకుండా త్వరలోనే ఈ ప్రభుత్వం ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొంటుంది. పాలమూరులో పేదల ఇండ్లు కూల్చివేత, హైడ్రా పేరుతో ప్రభుత్వ చర్యలను ఒక ప్రకటనలో శనివారం జిల్లా బీఆర్ఎస్ నాయకులు పానుగంటి సురేష్ కుమార్ విమర్శించడం జరిగింది.





# దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హరినాధబాబు, భద్రకాళి

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన బైరు హరినాధబాబు, డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి శనివారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి వారిద్దరిని అభినందించారు. హరినాధబాబుకి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు.

# కాంట్రాక్టర్ లైన్మెన్ రవి మృతికి కారకులైన లైన్మెన్లను సస్పెండ్ చేయాలి

## - బీఎస్పీ నాయకులు బసిరెడ్డి సంతోష్



వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు: మహబూబ్నగర్ జిల్లా అడ్డాకుల మండలానికి చెందిన విద్యుత్ కార్మికుడు రవి గతవారం విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది. శనివారం రవి దశదిన కర్మ కార్యక్రమానికి దేవరకద్ర బీఎస్పీ నాయకులు బసిరెడ్డి సంతోష్ రెడ్డి హాజరయ్యారు. అడ్డాకుల మండల పరిధిలో, కాటారం గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో, స్థానిక కాంట్రాక్టు లైన్ మెన్ ఎం.రవి విద్యుత్ పునరుద్ధించడానికి తిమ్మ పల్లెకు ఎల్సీ కావాలని, సబ్ స్టేషన్ లో డ్యూటీలో ఉన్న లైన్మెన్ గట్టప్ప, వెంకటేష్ విషయం తెలుపగా, వాళ్లు గుడిబండ కు ఎల్ సి ఇవ్వడం జరిగింది. వీళ్ళ నిర్లక్ష్యం కారణంగా ఏం.రవి ప్రాణం బలైపోయింది. కనుక, విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ఆరోజు డ్యూటీలో ఉన్న లైన్మెన్లను సస్పెండ్ చేయాలని దేవరకద్ర నియోజకవర్గ%శీ% బివిస్పీ పార్టీ నాయకులు బసిరెడ్డి సంతోష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# వనపర్తి వృద్ధాశ్రమంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ పెళ్లిరోజు వేడుకలు





వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి పట్టణంలోని నందనవనం వృద్ధాశ్రమంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ పెళ్లిరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పెద్దమందడి మండలం మద్దిగట్ల - మోజర్ల జడ్పిహెచ్ఎస్ 1997-98 టెన్త్ క్లాస్ బ్యాచ్‌హా స్నేహితులతో కలిసి రిటైర్డ్ ఆర్మీ జవాన్ రాజేశ్వర్ రెడ్డిహా పద్మ ల 23 పెళ్లిరోజు వేడుకలు వనపర్తి పట్టణంలోని వల్లభ్ నగర్ నందనవనం వృద్ధాశ్రమంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల రిటైర్డ్ హిందీ పండిత్ పాపన్నను ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఈ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్నేహితులతో కలిసి తమవంతుగాహా సమాజంలోహా సేవా దృక్పథంతో సమాజ సేవ చేయాలని నిర్ణయించుకున్నట్లుహా తెలిపారు. అందులో భాగంగానే వృద్ధాశ్రమనికి వచ్చి స్నేహితులతో వేడుకలు జరుపుకున్న సంతోషంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ లో నివాసం ఉంటున్న ఇక్కడికి వచ్చి వృద్ధాశ్రమం లో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. అనంతరం వృద్ధాశ్రమానికి 20 వేల వంట సామాగ్రిని స్నేహితులతో కలిసి అందజేశారు. అశ్రమంలో ఉంటున్న 16 మందిహా సభ్యులతో కలిసి భోజనాలు చేశారు. సమాజంలో వృద్ధుల పట్ల ప్రేమ ఆప్యాయతతో మెలగాలి అని సూచించారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్: మండల కేంద్రంలోని గుట్ట పై శ్రావణ మాసంలో జరిగే వేల్పుగొండ లక్మినరసింహస్వామి వేడుకల్లో భాగంగా స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం మండల పరిధిలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం అన్నదానం చేశారు. ఈ సందర్బంగా సంఘం జిల్లా నాయకులు చిట్టిమల్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ... అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అన్నారు. అలాగే గత రెండు సంత్సరాలుగా గుట్ట పైకి వచ్చే భక్తుల కోసం అన్న దానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్న దానం వంటి పవిత్రమైన కార్యక్రమం మరొకటి లేదన్నారు. అంతే కాకుండా సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందంజలో ఉంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి రాజయ్య, బోనగరి శ్రవణ్ కుమార్, రమేష్, మణికాంత్,గందె సీతారాములు, అంచురి యుగేందర్, నాగరాజు, హరి శంకర్, సోమేశ్వర్, రేవూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలతో ప్రజల్లో నమ్మకం పెంపొందించాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : మెరుగైన వైద్య సేవలతో ప్రజల్లో నమ్మకం పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం కలెక్టర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని మాతాశిశు ఆర్యోగ కేంద్రం ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటి, ఫార్మసీ, వార్డులు పరిశీలించారు. గర్భిణిలు, క్యాజువల్ వైద్య పరీక్షలకు వచ్చిన గర్భవతులు, రోగుల సహాయకులతో ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. డెలివరీ రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఇడిడి ల వివరాలు అడిగి, రెగ్యులర్ గా పర్యవేక్షణ చేస్తున్నది, లేనిది అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీ పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. డెలివరీలు పెంచాలని, గర్భిణులకు రెగ్యులర్ చెకప్ అయ్యేలా చూడాలని తెలిపారు. స్కానింగ్ కేంద్రాలను పరిశీలించి, ఎంతమంది టెక్నీషియన్లు ఉన్నది, ఎన్ని పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. మామోగ్రఫీ చేపడుతున్నది, ఎన్ని కేసులు చేసింది అడిగి తెలుసుకున్నారు. పరీక్షల రిజిష్టర్ కలెక్టర్ తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని వైద్య అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. రోజుకు సరాసరి పేషంట్ల వివరాలు, ఏ ఏ వైద్యసేవలు అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఎన్ని రకాల వైద్యపరీక్షలు, స్కానింగ్ లు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ప్రసవాలు చేస్తున్నది, ఇడిడి రిజిష్టర్ నిర్వహణ గురించి ఆరా తీసారు. సాధారణ ప్రసవాల గురించి అవగాహన కల్పించాలని, గర్భిణులకు ముందస్తుగా సాధారణ ప్రసవాలకు చేపట్టాల్సిన చర్యలపై చైతన్యం తేవాలన్నారు. వైద్యాధికారులు, రోగులు, రోగుల సహాయకులతో ఆసుపత్రి సేవల గురించి వివరించి, వారికి విశ్వాసం పెంచాలన్నారు. ఆసుపత్రిలో సమస్యలు, కావాల్సిన సౌకర్యాలకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటూ వచ్చే వారితో ప్రేమపూర్వకంగా మెలగాలని, వారికి మెరుగైన సేవలు అందించాలని అన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జర్వాలతో బాధపడేవారికి ఒక ప్రత్యేక వార్డు ఏర్పాటుచేసి, చికిత్స అందించాలన్నారు. వార్డులో 24 గంటలు వైద్యాధికారి అందుబాటులో ఉండి, ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణి స్త్రీలు సాధారణంగా వైద్యపరీక్షలకు వచ్చిన వారికి ఒత్తిడిని జయించే శక్తి కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మేటిషన్ రూమ్ ను కలెక్టర్ సందర్శించారు. గర్భిణిలకు ఏనిమిది సార్లు ప్రక్రియ విధానంను డాక్టర్లు ఈ సందర్భంగా కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ కాన్పుల వార్డు, ఐసియు, ఇన్ బోర్న్ యూనిట్, నవజాత శిశు సంరక్షణ కేంద్రం, అమృతం తల్లిపాల కేంద్రం, తల్లిపాలను సేకరించి, నీల్వ ఉంచే కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. టాయిలెట్ల మరమ్మతులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. రాంబాబు, వైద్యాధికారులు, తదితరులు ఉన్నారు.

# వెల్టూర్ గ్రామంలోని ప్రధాన రహదారి పై వరద నీరు

## - వరద నీటిని వెంటనే తొలగించాలని కోరుతున్న గ్రామస్తులు




వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలోని ప్రధాన రహదారి పై పూర్తిగా వరద నీరు చేరింది. దాదాపు మోకాళ్ళ లోతు వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరద నీరు మరింత పెరిగే అవకాశం ఉందని, వెంటనే అధికారులు స్పందించి వరద నీటిని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి పై వరద నీరు రావడంతో వ్యాపారస్తులు, వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రహదారికి అనుకొని ఉన్నటువంటి ఇంటి యజమానులు వరద నీరు పోవడానికి సహకరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదే విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా... రహదారి కి ఆనుకొని ఉన్న ఇంటి యజమానులతో మాట్లాడి, గ్రామ పెద్దల సహకారంతో వరద నీటిని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని, గ్రామ ప్రజల సహకరించాలని కోరారు.

# పెసరకు కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలి

## -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన పెసర కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన పెసర ను మంత్రి పరిశీలించారు. వాతావరణ పరిస్థితుల తేమ శాతం నిర్ధారిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉందన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల మేరకు ఉన్న పెసరకు కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి తనిఖీ సందర్భంగా జిల్లా మార్క్ ఫెడ్ అధికారి సునీత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అధికారులు, రైతులు తదితరులు వున్నారు.

# దర్శి పట్టణం, శివరాజ్ నగర్ లో పింఛన్ల పంపిణీ చేసిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, తెలంగాణ ముచ్చట్లు : ఈరోజు దర్శి పట్టణం, శివరాజ్ నగర్ లో పింఛన్ల పంపిణీ చేసిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ లిడాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లక్ష్మి గారి తో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు గారు ఉన్నారు. నెలలో ఒకటో తారీఖు ముందే ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేయడమనేది దేశ చరిత్రలో ప్రథమం అని దర్శి టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. పింఛన్ల పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తుంటే.. చాలా సంతోషంగా ఉందని ఆమె శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుంభవృష్టిగా కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయక వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె వెల్లడించారు. వర్షంలోనూ ప్రభుత్వ అధికార యంత్రాంగం పింఛన్లు పంపిణీ చేయడం, లబ్ధిదారులతో మాట్లాడడం అందరినీ ఆకర్షించిందన్నారు.. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మీడియాతో మాట్లాడారు.. సెప్టెంబర్ 1న సెలవు కావడంతో.. ముందు రోజే పెన్షన్ల పంపిణీకి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని.. లబ్ధిదారుల సంక్షేమం కోసం ఆలోచించే కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో దర్శి లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**వలస కూలీలకు ఉచిత భోజన సదుపాయం కల్పించిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి:-**

దర్శి నగర పంచాయతీలోని శివరాజ్ నగర్ లో బ్రతుకుతెరువు కోసం వలసలు వచ్చి, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వంట కూడా చేసుకోలేని పరిస్థితిలో ఉన్న వలస కూలీల విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ గారు వారికి భోజన సదుపాయం కల్పించారు. పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అనంతరం శివరాజ్ నగర్ వెళ్లి వలస కూలీల వద్దకు వెళ్లి లక్ష్మి వారికి భోజనం ప్యాకెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాపారావు దర్శి లోని వివిద హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరాన్ని ప్రణాళికాబద్ధంగాఅభివృద్ధి చేస్తున్నాం

## -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : నగరాన్ని ప్రణాళికాబద్ధంగాఅభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి నగరంలోని 34వ డివిజన్ లోని బురదరాఘవపురం లో రూ. 195 లక్షల వ్యయంతో నిర్మించనున్న మేజర్ స్మార్ట్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. నిర్మాణ పనులు నాణ్యతతో, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. రోజువారి పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునకొల్లు నీరజ, కార్పొరేటర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఆదివారం 1 -09- 2024


# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : భారీ వర్షాల దృష్ట్యా వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో భారీ వర్ష సూచన నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలపై, కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు ప్రజలు సహాయానికి 24/7 ఫోన్ నెం. 9063211298, టోల్‌ఫ్రీ నెం.1077కు కాల్ చేయాలని ఫోన్ నెం. కు వాట్సాప్ కూడా చేయవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలోని చెరువులు, నీటి వనరులపై నిఘా పెట్టాలని అన్నారు. చెరువులు, వాగుల్లోకి ప్రజలు వెళ్ళకుండా అధికారులు అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న చెరువులు, రిజర్వాయర్లు, కాల్వల నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువులు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆయన సూచించారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకల వద్ద మత్తడి పొంగిపొర్లే ప్రాంతాలను గుర్తించి 24 గంటలు పర్యవేక్షించాలని ఆయన అన్నారు. జిల్లా అధికారులు తహశీల్దారులు, ఎంపిడిఓ, ఎంపివోలు భారీ వర్షాల నేపథ్యంలో హెడ్‌క్వార్టర్‌లో ఉండి సమన్వయంతో పనులు చేయాలన్నారు. చెరువులు, వాగుల వద్ద చేపలు పట్టడానికి అనుమతించవద్దని ఆయన అన్నారు. కల్వర్టులు, రోడ్లపై ప్రవాహాలు వున్నచోట రహదారిని మూసివేయాలని, ప్రజలు దాటకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. నీటి



ప్రవాహాల వద్ద వలంటీర్లను ఉంచాలన్నారు. బ్యారికేట్స్ అవసరం ఉన్న ప్రతిచోట పెట్టాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం అందుబాటులో ఉంచుకొని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఎలాంటి ప్రాణ, ఆస్థి, జంతు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాల విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు. దామిని యాప్ గురించి అవగాహన కల్పించి, పిడుగుల నుండి రక్షణ పొందేలా చైతన్యం తేవాలన్నారు. నీటి ప్రవాహాల వద్ద వలంటీర్లను ఉంచాలన్నారు. బ్యారికేట్స్ అవసరం ఉన్న ప్రతిచోట పెట్టాలన్నారు. ఈ సమీక్ష లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జెడ్పి సిఇఓ దీక్ష రైనా, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి నాగలక్ష్మి, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, ఎంపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు

బాపట్లబ్యూరో,తెలంగాణ ముచ్చట్లు : బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆగష్టు 30/31 న రాత్రి ఎస్సై ఆపై స్థాయి పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని చేపట్టినారు. స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పరిస్థితు లు, అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. నూతన చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు తదితర విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అడిషనల్ ఎస్పి టి.పి.విఠలేశ్వర్, ఏఆర్ డిఎస్పి ఎస్. చంద్రమోహన్, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే.గంగాధర్ రావు లతో కలిసి బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంకటపాలెం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించినారు. స్థానిక ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వారికి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి వాటి బారిన పడకుండా అప్రమత్తంగా వ్యవహరించవలసిన తీరును గురించి అవగాహన కల్పించారు. బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు సైతం పాండురంగాపురం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిం చినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి ఐపీఎస్ గారు మాట్లాడుతూ జిల్లా పోలీస్ అధికారులు నిర్వహిస్తున్న "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు.

# ఆర్టీసీలో మీసేవలు శెభాష్...అందుకోండి మా అభినందనలు

## - ఆర్టీసీ ఉద్యోగుల ఉద్యోగ విరమణ అభినందన సభలో ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీలో సుదీర్ఘకాలం వివిధ హోదాలలో పనిచేసి ఆరోగ్యంగా సంస్థ నుండి ఉద్యోగ విరమణ పొందుతున్న ఆర్టీసీ ఉద్యోగుల సేవలను "శభాష్ మీ సేవలు అందుకోండి అభినందనలు" అంటూ ఖమ్మం డిపో మేనేజర్ ఉద్యోగులను అభినందించారు. శనివారం సాయంత్రం ఖమ్మం నూతన బస్ స్టేషన్ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులను పూలదండలు,పుష్పగుచ్చాలు,జ్ఞాపికలు,బహుమతులతో ఘనంగా సన్మానించారు. ముందుగా సంస్థ యాజమాన్యం తరపున సన్మాన పత్రం మరియు బహుమతిని ఇచ్చి శాలువాతో డిపో మేనేజర్ దినేష్ కుమార్ మరియు ఆఫీస్ సూపరింటెండెంట్ జయరాజు, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామయ్య లు ఘనంగా సన్మానించారు.సన్మానం పొందిన వారిలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆకుతోట శ్రీనివాసరావు,రాజ్యలక్ష్మి కంట్రోలర్ చిరుమనేని రామయ్య,వెంకటరత్నమ్మ, మరియు కండక్టర్లు వినుకొండ రామయ్య,రజిని పగడికత్తుల నాగేశ్వరరావు,కమల పొనుగోటి సీతారామారావు, లక్ష్మి దంపతులు ఉన్నారు. తమను ఘనంగా సన్మానించిన ఆర్టీసీ అధికారులకు,ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులకు బంధుమిత్రులకు సన్మాన గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు కుటుంబ సభ్యులు సహకరించి వారికి ఏ విధమైన లోటు రాకుండా చూడాలని డిపో మేనేజర్ కుటుంబ సభ్యులకు సూచించారు.వాస్తవంగా ఆర్టీసీలో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లలు ఉన్నత విద్యల్లోనూ, ఉద్యోగాల్లోనూ, వృత్తుల్లోనూ రాణిస్తున్నారని తమ తల్లిదండ్రుల కష్టాన్ని,పనితనాన్ని చూసి పిల్లలు రాణించటం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.రిటైర్మెంట్ తర్వాత తమ విశ్రాంత జీవితాన్ని ప్లాన్ చేసుకోవాలని ఆర్థిక విషయాలను,ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలని డిపో మేనేజర్ సూచించారు. ప్రణాళికాబద్ధమైన జీవనం ద్వారా సంపూర్ణ జీవితాన్ని కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజారవాణా సంస్థలో సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు ఆదర్శవంతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులను తోటి ఉద్యోగులు బంధుమిత్రులు,కుటుంబ సభ్యులు శాలువాలు, పూలదండలు,జ్ఞాపికలతో ఘనంగా ఆత్మీయంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పి. దినేష్ కుమార్,అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య,ఆఫీసు సూపరింటెండెంట్ జయరాజు మరియు ఉద్యోగ,కార్మిక సంఘాల నాయకులు గడ్డం లింగమూర్తి,ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు,దమ్మాలపాటి శ్రీనివాసరావు,అప్పన పురుషోత్తమ రావు,కొమ్ము వినోదరావు,గుండు మాధవరావు,చావా రమేష్,గుగ్గిళ్ళ రోశయ్య,హెచ్చు బసవయ్య రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు తోకల బాబు,సామినేని శ్యామ్ సుందర్రావు,కందుల వెంకటేశ్వర్లు,జంగం వెంకటేశ్వర్లు, తిప్పారెడ్డి ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలకు, నిమజ్జనం కార్యక్రమాల నిర్వహణపై పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

## - మనమందరం బాధ్యతగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణానికి మేలు కలిగేలా చూడాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





అనంతపురం, తెలంగాణ ముచ్చట్లు : వినాయక చవితి ఉత్సవాల కోసం, నిమజ్జనం కార్యక్రమాల నిర్వహణపై పకడ్బందీగా అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో, గణేష్ ఉత్సవ కమిటీల సమన్వయంతో జిల్లాలో సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలని, ఇందుకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ కోరారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లోరానున్న వినాయక చవితి ఉత్సావాల నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకుందామన్నారు. అనంతపురం నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ వారు సహకార సమన్వయంతో వినాయక నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని, అందరూ సహకరించాలని అన్నారు. అనంతపురం నగర వినాయక ఉత్సవ కమిటీ ప్రత్యేక శ్రద్ధతో మహోత్సవాలకు సహకారం అందిస్తున్న%శీ%దుకు సంతోషం అని అన్నారు. మనమందరం బాధ్యతగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణానికి మేలు కలిగేలా చూడాల్సి ఉంటుందని, అనంతపురం నగరంలో వేల విగ్రహాలు పూజింపబడతాయని, మట్టి వినాయకుల నిమజ్జనం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని వుండదని తెలిపారు. బ్లీచింగ్, శానిటేషన్, త్రాగు నీరు, స్టేజి, లైటింగ్ ఏర్పాట్లు, బ్యారికేడింగ్ పోలీస్ వారితో సమన్వయము చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ కు సూచించారు. నిమజ్జన కార్యక్రమం కొరకు నీటి నిల్వ తగినంత ఉండేలాహా చూడాలని అధికారులకు సూచించారు. అంబులెన్స్ ల ఏర్పాటు, ప్రథమ చికిత్స ఏర్పాటు ఉండాలని, ఎంతమందికి చికిత్స అందిస్తున్నాము ఆన్లైన్ నందు నమోదు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు నిమజ్జనం పాయింట్లను గుర్తించాలని, అలాగే గుత్తి రోడ్ లోని కెనాల్ లో నిమజ్జనం ముందు రోజు నీళ్లు ఉండేలా చర్యలుహా తీసుకోవాలన్నారు. ఏపీఎస్పీడిసిఎల్ వారు పవర్ కట్ లేకుండా చూడాలని, కరెంట్ తీగలు వేలాడుతుంటే వాటిని సరిచేయాలని, నిమజ్జనహా ఒకరోజు ముందుగానే కరెంటు తీగలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పట్టణాల్లో, మండలాల్లో కూడా పోలీస్, రెవెన్యూ, మండల అధికారులు, పంచాయితీ రాజ్, మునిసిపల్ అధికారులు సమన్వయంతో వినాయక విగ్రహ ఏర్పాట్లు, నిమజ్జన ఏర్పాట్లు సామరస్యంగా ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పండుగ వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, అధికారులు అప్రమత్తంగా బాధ్యతగా వ్యవహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ పి .జగదీష్ మాట్లాడుతూ.. వినాయక మహోత్సవ కమిటీ నిర్వహణ, నిమజ్జన కమిటీలతోహా ముందుగానే ఆన్లైన్ యాప్ ద్వారా నమోదు చేసి రూ.500 చలానా కట్టి అనుమతులు తీసుకోవాలన్నారు. సమన్వయంతో పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి మంటపానికి సంబంధించిన కమిటీ సభ్యుల వివరాలను ముందుగా తీసుకుంటామని, రాత్రి 10 నుండి ఉదయం 6 వరకు ఎలాంటి మైక్, సౌండ్ సిస్టం, డిజే వాడరాదని అన్నారు. వర్గాలుగా ఏర్పడి గొడవలు పడకుండా అందరూ ప్రశాంతంగా వినాయక మహోత్సవాలు జరిగేలా అందరూ సహకరించాలని, మండపాల వద్ద ఆల్కహాల్, గొడవలు చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ జి.రామకృష్ణరెడ్డి,హాకలెక్టరేట్ ఏవో మారుతి, అనంతపురం రూరల్ తహసిల్దార్ హరి కుమార్, అనంతపూర్ నగరపాలక అడిషనల్ కమిషనర్ శ్రీహరిబాబు, డిఎంహెచ్ఓ ఈబీ దేవి, అనంతపురం ఆర్డీవో వసంతబాబు, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసుల రెడ్డి, కళ్యాణదుర్గం ఆర్డీవో రాణి సుస్మిత, ఏపీఎస్డిసిఎల్ ఎస్ సి సంపత్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష,వి నాయక మహోత్సవ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు రమేష్, రామచంద్రయ్య, పూల చలపతి, ప్రమోద్ నిర్వాహకులు తదితరులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు.

# పిఎన్‌సిఏ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

సింగరాయకొండ,తెలంగాణ ముచ్చట్లు : సింగరాయకొండ లోని పిఎన్‌సిఎజూనియర్ కళాశాల నందు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డి .నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సింగరాయకొండ ఎస్సై మహేంద్ర హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ....విద్యార్థులు ఈ వయసులో కష్టపడి చదవాలని ఫలితంగా ఉన్నత స్థానాలను అధిరోహించి జీవితాంతం సుఖంగా జీవించగలరని... అది మీకు, మీ కన్న తల్లిదండ్రులకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. జీవితంలో విద్యార్థి దశ చాలా విలువైనదని మీరు ఈ దశలో తీసుకునే నిర్ణయాలే మీ భవిష్యత్తును నిర్ణయిస్తాయని తెలియజేశారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ గీతా రాణి మాట్లాడుతూ విద్యా విలువలను పెంపొందించడం కోసం ఎంతో శ్రమకోర్చి ఈ కళాశాలను స్థాపించామని, ప్రారంభంలో విద్యార్థులకు పరీక్ష ఫీజు తో సహా ఉచితంగా ఎడ్యుకేషన్ అందించమాని ..ఈరోజు ఈ ఉన్నత స్థాయికి చేరుకోవడానికి దోహదపడిన విద్యార్థులు అధ్యాపకులు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. అలానే విద్యార్థులైన మీరు కష్టపడి చదివి మంచి భవిష్యత్తును అందుకోవాలని ఆమె సూచించారు. చైర్మన్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాగా కష్టపడి ఉన్నత స్థితికి చేరుకున్న వారిలో ప్రస్తుతం వేదిక మీద ఉన్న ఎస్సై మంచి ఉదాహరణ అని పేర్కొన్నారు. ఆయన ఎంతో కష్టపడి ఈ దశకు చేరుకున్నాడని ఆయనను మీరందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# సెప్టెంబర్ 14 న జాతీయ లోక్ అదాలత్

## - జాతీయ లోక్ అదాలత్ లో ఉచిత సత్వర సమన్యాయం పొందవచ్చును : జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ. బీమారావు



చిత్తూరు, తెలంగాణ ముచ్చట్లు : గౌరవ సుప్రీంకోర్టు ఉత్తర్వులు, రాష్ట్ర హైకోర్టు సూచనలు మేరకు సెప్టెంబర్ 14 న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ. బీమారావు పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ నందు సెప్టెంబర్ 14 న జిల్లా లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ పై మీడియా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ గౌరవ కేంద్ర న్యాయ సేవ అధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు ఆదేశాలు సెప్టెంబర్14 న జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ తగాదాలు,మోటార్ వాహనాల కేసులు,చెక్ బౌన్స్ కేసులు,%జూ, ఊఎజ,వీజ%, బ్యాంక్ కేసులు,%దీూచీూ్రూూ% మొదలగు కేసులను పరిష్కరం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ కు గాను జిల్లా వ్యాప్తంగా 11,384 కేసులను గుర్తించడం జరిగిందని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు రెవిన్యూ, పోలీస్, బ్యాంక్ లు,చిట్ ఫండ్,బీమా కంపినీలు మరియు న్యాయవాదుల తో సమావేశాలు / వర్చువల్ ద్వారా సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సెప్టెంబర్ 14 న నిర్వహించే లోక్ అదాలత్ లో న్యాయ మూర్తులు,న్యాయ వాదులు,రెవిన్యూ, పోలీసు, బ్యాంకు అధికారులు ,చిట్ ఫండ్ కంపిణి లు,భీమ సంస్థ ప్రతినిధులు, కక్షదారులు పాల్గొని జిల్లాలో ఎక్కువ కేసులు పరిష్కరించి చిత్తూరు జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉండేలా సహకరించాలని చూచించారు.

# పేదల లోగిళ్ళలో పెన్షన్ల పండుగ ఒకరోజు ముందే వచ్చినందుకు సంతోషంతో ఆనంద పరవశలవుతున్నారు

## మంత్రి పొంగూరు నారాయణ









నెల్లూరు, తెలంగాణ ముచ్చట్లు : పేదల లోగిళ్ళలో పెన్షన్ల పండుగ ఒకరోజు ముందే వచ్చినందుకు సంతోషంతో ఆనంద పరవశలవుతున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శనివారం నాడు నగరంలోని ఎన్టీఆర్ నగర్ రాయపుపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. వివిధ రకాల పెన్షన్లను అందుకుంటున్న వారి ఇంటింటికి వెళ్లి మంత్రి నారాయణ పెన్షన్ అందిస్తూ ఆయా కుటుంబాల సంతోషంలో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో పెన్షన్లను అందించే ప్రభుత్వ ఉద్యోగులను ఇబ్బంది పెట్టకుండా, అదే సమయంలో సామాజిక పెన్షన్లు అందుకునే వారికి ఆలస్యం కాకుండా, ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టవలసిందిగా ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఒకరోజు ముందుగా పెన్షన్ రావడంతో పేద ప్రజలు సంతోషంగా ఉన్నారని, వారి సంతోషంలో తానుకూడా భాగస్వామినై నందుకు ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ పేదల సంక్షేమానికి పెద్దపేట వేస్తూ, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ పెన్షన్లు అందిస్తున్నామన్నారు. యువతకు ఉద్యోగావకాశాల కల్పన లక్ష్యంగా వివిధ పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. అంతేకాకుండా స్థానిక సంస్థలను బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేనందున వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టాయని, తిరిగి నెమ్మదిగా గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.









# చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ

## - ఒక్కరోజు ముందుగానే కూటమి పార్టీ మండల నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ...

తిరుపతి,తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 1వ తేదీన ఇవ్వవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను ఒకరోజు ముందుగానే అవ్వ, తాతలకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా పాకాల మండలం పదిపట్ల బైలు పంచాయితీలో కూటమి పార్టీ మండల నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ప్రభుత్వం ముందు రోజు ఆగస్టు 31న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ 100% పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. పెంచిన పెన్షన్ ను లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే మా పెద్దాయన చంద్రబాబు ఒక్క రోజు ముందు పెన్షన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. తమ గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు పలు గ్రామ సమస్యలను వివరించిన గ్రామస్తులు. ఎమ్మెల్యే పలు సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్ని సమస్యలకు నిధులు రావడం జరిగిందని వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పార్టీలకతీతంగా కలిసిమెలిసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

# తిరుపతి జిల్లాలో 3 కేంద్రాలు

## - హాజరుకానున్న 821 మంది అభ్యర్థులు : జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్





తిరుపతి, తెలంగాణ ముచ్చట్లు :సెప్టెంబర్ 1 వ తేదీన నిర్వహించనున్న యుపిఎస్సి కంబైండ్ డిఫెన్స్ సర్వీసెస్, నేషనల్ డిఫెన్స్ అకాడమి & నావెల్ అకాడమి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని డి ఆర్ ఓ చాంబర్ నందు యూపీఎస్సీ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ...సెప్టెంబర్ 1 వ తేదీన యుపిఎస్సి ఆద్వర్యంలో జరగనున్న నేషనల్ డిఫెన్స్ అకాడమి & నావెల్ అకాడమి 2024 పరీక్షలు గణితం పేపర్ ఉదయం 10 గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు మధ్యాహ్నం సెషన్ జనరల్ ఎబిలిటీ పేపర్ 2 గం. నుండి సాయంత్రం 4.30 గం.ల వరకు ఉంటుందని తెలిపారు. అలాగే కంబైండ్ డిఫెన్స్ సర్వీసెస్ 2024 పరీక్షలకు సంబంధించి ఇంగ్లీష్ పేపర్ ఉదయం 9గం.ల నుండి 11 గం.ల వరకు, జనరల్ నాలెడ్జ్ పేపర్ మధ్యాహ్నం 12 నుండి 2 గం.ల వరకు ఉంటుందని, ఎలిమెంటరీ గణితం మధ్యాహ్నం 3 గం. నుండి సాయంత్రం 5 గం.ల వరకు ఉంటుందని తెలిపారు. తిరుపతిలో మూడు పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తున్నామని, ఈ పరీక్షలను ఉదయం, మధ్యాహ్నం నిర్వహించనున్నారని, 821 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు గదులు, త్రాగు నీరు, లైటింగ్ తదితర వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతి లేదని తెలిపారు.

# శ్రీశైలం గ్రామంలో సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం

## ఒకరోజు ముందే పంపిణీ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్న పింఛన్ దారులు

శ్రీశైలం, తెలంగాణ ముచ్చట్లు : శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి గారి ఆదేశాల మేరకు శ్రీశైలం గ్రామములో వర్షం కురుస్తున్న కూడ ఉదయం నుండే ఇంటింటికి వెళ్లి సామజిక పెన్షన్స్ పంపిణి చేయడం జరిగింది.రేపు ఒకటవ తేదీ సెలవు కారణంగా ఒక రోజు ముందే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాస రెడ్డి, యూనిట్ ఇంచార్జి రమణ, ఐటీడీపి రాజు,బూత్ కన్వీనర్లు, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలుపాల్గొనడం జరిగింది.

# సినిమా న్యూస్




## కఠినమైన షెడ్యూళ్లతో పీసీ తంటాలు



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా వరుసగా హాలీవుడ్ చిత్రాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల ముంబైలో తన సోదరుడి నిశ్చితార్థ కార్యక్రమానికి ఎటెండైంది. అంతకుముందు తన కొత్త హాలీవుడ్ చిత్రం %-%ది బ్లఫ్%-% చిత్రీకరణను పూర్తి చేసింది. ఈ చిత్రానికి ఫ్రాంక్ ఇ.ఫ్లవర్స్ దర్శకత్వం వహిస్తున్నారు. కార్ల్ అర్బన్ సహనటుడు. ఈ సినిమా సెట్స్ లో తీవ్రంగా గాయపడిన కొన్ని ఫోటోలను షేర్ చేసిన పీసీ పెద్ద షాకిచ్చింది. ఇప్పటికే ముఖం అంతా గాయాలైన ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. చిత్రీకరణ సమయంలో ప్రియాంక తన కష్టాలు, గాయాలు, సినిమా సెట్‌లను చూపించే అనేక తెరవెనుక ఫోటోలను తాజాగా మరోసారి షేర్ చేసింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ప్రియాంక ఈ పైరేట్ అడ్వెంచర్ మూవీ చేసేటప్పుడు తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి మాట్లాడింది. ప్రియాంక చోప్రా %-%ది బ్లఫ్%-% కోసం క్రూరమైన షెడ్యూల్ లో పాల్గొన్నానని వెల్లడించింది. వారానికి 6రోజులు.. రోజుకు 12 గంటల రోజులు తీవ్రంగా శ్రమించానని పీసీ తెలిపింది. కొన్నిసార్లు సెట్లో తీవ్ర గాయాలయ్యాయని, ఒంటరిగా గడపాల్సొచ్చిందని, చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నానని కూడా పీసీ వెల్లడించింది. సెట్‌లో తన గాయాల గురించి ప్రియాంక వోగ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించింది. సినిమా సెట్స్‌లో తన అనుభవాల గురించి మాట్లాడుతూ.. చిత్రీకరణ సమయంలో తాను గాయపడ్డానని తెలిపింది. నేను ఎల్లప్పుడూ ఇలాంటి దెబ్బలను సహజంగా భావించి ఆస్వాధించాను. కానీ మనిషి పెద్దయ్యాక కచ్చితంగా దాని ఫలితాన్ని అనుభవిస్తారు. కోలుకోవడం అంత త్వరగా వీలుపడదు అని పెరిగిన వయసు గురించి గుర్తు చేసుకుంది. రోజులు నిజంగా కఠినమైనవి.. తీవ్రమైనవి.. కానీ అదే సమయంలో హాస్యాస్పదంగా చాలా రొటీన్ గాను ఉంటాయి. నేను మే 2024 నుండి %-%ది బ్లఫ్%-% చిత్రీకరణలో ఉన్నాను. వారానికి ఆరు రోజులు పని చేసాను. నేను చాలా రోజులలో 4:30- 5.00 గంటల మధ్య మేల్కొన్నాను. 12 గంటలు పనిచేసాను.. ఇంటికి వెళ్లి రాత్రి భోజనం చేశాను.. నా కుమార్తెతో ఆడుకున్నాను.. మా అమ్మతో లేదా ఇతర పనిలో మునిగి అలాగే నిద్రపోయాను.. ఆపై మేల్కొన్నాను. మరుసటి రోజు అన్నింటినీ రిపీట్ చేసాను..! అంటూ తన రోజువారీ షెడ్యూల్ గురించి తెలిపింది. కానీ ఆస్ట్రేలియాలో షూటింగ్ సమయంలో కొంత కుటుంబ సమయాన్ని గడిపానని వెల్లడించింది. తల్లి మధు చోప్రా, కుమార్తె మాల్తీ మేరీ తో పీసీ కలిసి ఉన్నారు. అయితే చిత్రీకరణ సమయంలో చాలా కఠినంగా అనిపించింది. నేను ఒంటరిగా ఉన్నట్టు అనిపించిందని పీసీ తెలిపింది. నేను మేల్కొని ఉన్నప్పుడు నా కుటుంబం, స్నేహితులు, ఇతర బృందం నిద్రపోతున్నారు. నేను నిద్రిస్తున్నప్పుడు వారు మేల్కొని ఉన్నారు. ఇది మృగం స్వభావం.. నేను ఊహించనిది.. అని పీసీ అన్నారు. హెడ్స్ ఆఫ్ స్టేట్, ది బ్లఫ్ అనే రెండు సినిమాలతో పీసీ ఇటీవల బిజీగా ఉంది. హెడ్స్ ఆఫ్ స్టేట్‌లో ఇద్రిస్ ఎల్బా, జాన్ సెనా తదితరులతో కలిసి నటిస్తోంది. ఇలియా నైషుల్లర్ దర్శకత్వం వహిస్తున్నారు.


## భారతదేశంలో అత్యంత సంపన్న నటి ఎవరు?



భారతదేశంలో అత్యంత ధనికురాలైన సినీ నటి ఎవరు? అంటే .. తొలిగా స్ట్రైక్ అయ్యే పేర్లు కొన్ని ఉన్నాయి. దీపిక పదుకొనే, ప్రియాంక చోప్రా, అలియా భట్, కత్రినా, ఐశ్వర్యారాయ్ ఇలా కొందరి పేర్లు చెబుతారు. కానీ ఈ భామలందరి కంటే ధనవంతురాలైన కథానాయిక మన దేశంలో ఉన్నారు. భారతదేశపు అత్యంత ధనిక నటి నికర ఆస్తుల విలువ రూ. 4600 కోట్లు. గడిచిన 15 ఏళ్లలో ఒక్క హిట్ సినిమాలో కూడా కనిపించలేదు. అయినా తన రేంజు ఎక్కడా తగ్గలేదు. వివరాల్లోకి వెళితే... ఈ సంపన్న కథానాయిక మరెవరో కాదు.. ది గ్రేట్ జూహీ చావ్లా. ఈ వెటరన్ నటి మాధురి ధీక్షిత్, కరిష్మా కపూర్ లాంటి కథానాయికల కంటే సీనియర్. అగ్ర కథానాయికగా సినీపరిశ్రమను ఏలారు. హిందీ చిత్రసీమతో పాటు తెలుగు, తమిళ పరిశ్రమల్లోను జూహీ సుపరిచితురాలు. హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2024 ఎడిషన్ వివరాల ప్రకారం.. ధనిక కథానాయికల జాబితాలో జూహీ చావ్లా పేరు కనిపించింది. నిజం చెప్పాలంటే దేశంలో అత్యంత ధనిక నటుడిగా షారూఖ్ నిలిస్తే.. మహిళా నటీమణుల్లో జూహీ చావ్లానే నంబర్ 1 ఆస్తిపరురాలిగా రికార్డుల్లో కనిపించింది. షారూఖ్ 7300 కోట్ల ఆస్తులతో నంబర్-1 స్థానంలో నిలవగా, జూహీ చావ్లా 4600 కోట్ల నికర ఆస్తి విలువతో ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచిందని హురూన్ ఇండియా వెల్లడించింది. 90వ దశకంలో హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రశ్రేణి నటీమణుల్లో జూహీ చావ్లా ఒకరు. ఖయామత్ సే ఖయామత్ తక్‌తో తెరంగేట్రం చేసిన తర్వాత 90లలో బోల్ రాధా బోల్, డర్, లోఫర్, ఇష్క్ వంటి హిట్ చిత్రాలతో బాక్సాఫీస్‌ను శాసించింది. కానీ 2000 తర్వాత పూర్తిగా నిర్మాతగా కొనసాగారు. కొన్నిసార్లు సహాయ పాత్రల్లో కనిపించారు. జూహీ చిత్ర నిర్మాణంలో షారుఖ్ భాగస్వామి. మొదట డ్రీమ్స్ అన్‌లిమిటెడ్ .. ఇప్పుడు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో జూహీ భాగస్వామిగా ఉన్నారు. 2009 నుండి (లక్ బై ఛాన్స్ విడుదలైనప్పుడు) జూహీకి బాక్సాఫీస్ హిట్ లేకపోయినా, రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పెట్టుబడి పెట్టడం .. నైట్ రైడర్స్ క్రికెట్ ఫ్రాంచైజీ సహ-యజమాని కావడం వల్ల జూహీ ఆదాయం ఎన్నో రెట్లు పెరిగింది. ఐశ్వర్య రాయ్ (రూ. 900 కోట్లు), ప్రియాంక చోప్రా (రూ. 850 కోట్లు), అలియా భట్ (రూ. 550 కోట్లు), దీపికా పదుకొనే (రూ. 400 కోట్లు), కత్రినా కైఫ్ (రూ. 240 కోట్లు) వంటి అగ్రశ్రేణి కథానాయికల ఆదాయాలన్నిటినీ కలిపినా అంతకుమించి అని జూహీ నిరూపించింది.

భారతదేశంలో నం.1 ధనికుడు అదానీ: 11.6 లక్షల కోట్ల నికర ఆస్తి విలువతో అత్యంత సంపన్న భారతీయుడిగా ముఖేష్ అంబానీ స్థానంలో గౌతమ్ అదానీ అగ్రస్థానం దక్కించుకోవడం నిజంగా ఆశ్చర్యం కలిగింది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ రిపోర్టు వల్ల ఏర్పడిన నష్టాన్ని తిరిగి రికవరీ అవుతూ.. గత ఏడాది గౌతమ్ అదానీ నికర ఆస్తుల విలువ 95 శాతం పెరిగి రూ. 11.6 లక్షల కోట్లకు చేరుకుందని, ఇది ముఖేష్ అంబానీ స్థానంలో అత్యంత సంపన్న భారతీయుడిగా అవతరించడానికి సహాయపడిందని జాతీయ మీడియాలు తమ కథనాల్లో పేర్కొన్నాయి.

## ప్రగ్య అందాల జిగిబిగి చూసారా?



కంచె బ్యూటీ ప్రగ్య జైశ్వాల్ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పని లేదు. చాలా కాలంగా స్టార్ డమ్ కోసం ఈ బ్యూటీ చేయని ప్రయత్నం లేదు. నందమూరి బాలకృష్ణ సహా పలువురు యువహీరోల సరసన తెలుగులో అవకాశాలు అందుకున్న ప్రగ్య అటుపై బాలీవుడ్ లో సల్మాన్ భాయ్ సినిమాలోను నటించింది. కానీ పెద్ద సినిమాలేవీ తాను ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. తనకు కెరీర్ పరంగా అంతగా మైలేజ్ ని ఇవ్వలేదు. అయినా పట్టువదలని ఈ బ్యూటీ ఇప్పటికీ తన ప్రయత్నాలను విరమించలేదు. మరోవైపు సోషల్ మీడియాల్లో ఆర్జన కోసం ప్రగ్య నిరంతరం ఫోటోషూట్లు, వీడియోలను షేర్ చేస్తోంది. సామాజిక మాధ్యమాల్లో అభిమానులకు నేరుగా టచ్ లో ఉంటోంది. తాజాగా ప్రగ్య షేర్ చేసిన ఓ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ఈ కొత్త లుక్ యూత్ లోకి వేగంగా దూసుకెళుతోంది. ప్రగ్య హాఫ్ వైట్ చీరలో ఎంతో అందంగా ఒద్దికగా కనిపిస్తోంది. కాంబినేషన్ గా హాఫ్ షోల్డర్ వైట్ బ్లౌజ్ ని ధరించి, నాభి దిగువగా చీర కుచ్చిళ్లను దోపిన వైనం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆన్ లొకేషన్ నుంచి ఈ స్పెషల్ ఫోటోషూట్ ని ప్రగ్య షేర్ చేసిందని ఫోటోలు చూస్తే అర్థమవుతోంది. అయితే ప్రగ్య వైట్ అండ్ స్వీట్ లుక్ చూశాక నెటిజనులు రకరకాలుగా కామెంట్ చేస్తున్నారు. ప్రగ్య రతి రాణిని తలపిస్తోంది అంటూ ఒక అభిమాని ఘాటుగానే వ్యాఖ్యానించాడు. తెలుగు, హిందీలో అడపాదడపా అవకాశాలొస్తున్నాయి. ఇటీవల వెబ్ సిరీస్ లలో నటించేందుకు సంతకాలు చేస్తోందని సమాచారం. తాజా ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

## బాలీవుడ్ కంగనని ఏకాకిని చేసిందిగా!

బాలీవుడ్ నటి కంగనా రనౌత్ నటించిన ఎమర్జెన్సీ రిలీజ్ వేళ కొన్ని రాష్ట్రాల్లో నిషేధ అంశం తెరపైకి వస్తోన్న సంగతి తెలిసిందే. రిలీజ్ పై తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంటుంది. మరోవైపు శిరోమణి అకాళీదళ్ దిల్లీ పార్టీ నిలిపివేయాలంటూ సీబీఎఫ్ సీని ఆశ్రయించింది. ఇంకోవైపు సిక్కు సంఘాలు రిలీజ్ పై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. కొంత మంది దుండగులు ఏకంగా కంగనని అత్యాచా రం చేసి చంపేస్తామంటూ బెదిరిపు లేఖలు సైతం రిలీజ్ చేసారు. అయినా కంగన ఎక్కడా వెనక్కి తగ్గలేదు. నా సినిమా రిలీజ్ ని ఎవరాపుతారో? చూస్తానంటూ మరో సంచలన ప్రకటన రిలీజ్ చేసింది. అత్యవసర పరిస్థితిని ఎక్కడా వక్రీకరించకుండా ఉన్నది? ఉన్నట్లే చూపించామని, ఎవర్నీ కించ పరచడం గానీ, ఎలాంటి సున్నిత అంశాలు టచ్ చేయలేదంటూ పేర్కొంది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com